ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 18-12-2025 | పేజీలు: 16

## జిల్లాలో ప్రశాంతంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు



8లో



# స్థానిక బరిలో చెయ్యిచ్చారు..

6లో

- ఉత్కంఠభరితంగా ముగిసిన మూడో విడత ఎన్నికలు
- తగ్గిన కాంగ్రెస్ గ్రాఫ్, పుంజుకున్న బీఆర్ఎస్
- ఫలితం చూపని ప్రలోభాలు
- పతనానికి కారకులుగా అధికారపార్టీ ఇంచార్జీలు

చెన్నూరు నియోజకవర్గంలో మూడవ విడత స్థానిక ఎన్నికలు ఉత్కంఠభరితంగా ముగిసాయి. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సొంత నియోజకవర్గంలో స్థానిక పోరులో కాంగ్రెస్ జోరే ఉంటుందని విశ్లేషకులు ఊహించినప్పటికీ, ప్రజలు మాత్రం అందుకు భిన్నంగా తీర్పిచ్చారు. రాష్ట్రంలో మంత్రి తన ఉనికిని చాటుకునేందుకు స్థానిక ఎన్నికల్లో తన సత్తా చాటాలనుకున్నా పలువురు మండల ఇంచార్జీల కక్కుర్తి మంత్రికి చెంపపట్టయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెన్నూరు మండలానికి చెందిన ఇరువురు అధికారపార్టీ మండల ఇంచార్జీలు కాయ్ రాజా కాయ్ అనే మాదిరిగా గెలుపోటములతో సంబంధం లేకుండా టికెట్ల ఆశచూపి ఆశావాహుల నుండి భారీ వసూళ్లకు పాల్పడి ప్రజల్లో పట్టున్న నేతలను పక్కన పెట్టి ప్రజాదరణ లేని వారిని సర్పంచ్ అభ్యర్థులుగా బలపరిచారనే ఆరోపణలు స్థానికంగా దుమారం లేపాయి.

చెన్నూరు డిసెంబర్ 17(ప్రజాజ్యోతి)

## ప్రశాంతంగా మూడవ దశ పంచాయతీ పోలింగ్

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు
- పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ
- జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ నిఘా
- జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల

7లో



## ప్రశాంతంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

6 మండలాలలో 938 సిబ్బందితో పటిష్ట బందోబస్తు

ఉదయం 7 గంటల నుండి ఎన్నికల సరళి పర్యవేక్షణ

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

8లో



# మంచిర్యాలలో ఘనంగాప్రభుత్వ పెన్షన్ దారుల జాతీయ పెన్షనర్స్ డే వేడుకలు





**మంచిర్యాల, 17,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పెన్షన్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. సర్వోన్నత నాయస్థానం "పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదని, అది పెన్షనర్స్ హక్కు అని 17, డిసెంబర్,1982 తీర్పు ఇచ్చిన రోజున దేశవ్యాప్తంగా జరుపుకునే జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా స్వర్గీయ ధరం స్వరూప్ నాకార చిత్రపటానికి పూల మాల సమర్పించి పింఛనుదారులకు అందించిన వారి విశిష్టమైన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్స్ కె .నారాయణ, వి.ఎల్ నరసింహులను ఘనంగా సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పలువురు మంచిర్యాల యూనిట్, జిల్లా నాయకులు మాట్లాడుతూ, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పింఛన్ దారులందరూ పెన్షన్ పొందుతూ ప్రశాంతమైన జీవితం గడుపడం వెనుక స్వర్గీయ ధరం స్వరూప్ నాకారా చేసిన అలుపెరుగని కృషి, కొనసాగించిన న్యాయ పోరాటం చిరస్మరణీయం అన్నారు..పెన్షన్ అంటే భిక్ష కాదని, ప్రభుత్వం ఇచ్చే దయా ధర్మం కాదని,పెన్షన్ హక్కు దానిని చెల్లించవలిసిన భాధ్యత ప్రభుత్వాలదనని అద్భుతమైన తీర్పు నిచ్చి పెన్షనరలందరి మదిలో చిరస్థాయిగా నిలిచిన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ వై వీ చంద్రచూడ్ గారికీ జోహార్లు అర్పించారు. స్వర్గీయ డి.ఎస్ నాకరా, జస్టిస్ వై.వి చంద్రచూడ్ సేవల ద్వారా పెన్షన్ పొందుతున్న యావత్ పెన్షనర్లందరికీ ఎంతో గర్వకారణమని కొనియాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ,పెన్షనర్ల పట్ల వ్యతిరేక విధానాలు ఆలంబించడం తోచనీయమన్నారు. అన్నిరకాల జబ్బులకు, అన్నీ ఆసుపత్రుల్లో వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డులు జారీ చేస్తామని మర్చిపోవడం విచారకరమన్నారు.ఇకనైనా ఉద్యోగ పెన్షనర్ల సహన్నాన్నీ పరీక్షించకుండా.. పెన్షనర్ల జాక్ తో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలనీ అన్నారు. తక్షణమే 2024 తర్వాత రిటైరైన పెన్షనర్లకూ పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలను, పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని,ెన్షనర్ల సమస్యలు తక్షణ పరిష్కారానికై పెన్షనర్ల ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.సుధాకర్ రెడ్డి కైరం జనార్ధన్, నాయకులు కె.జగదీశ్వర్, ఎన్.రామన్న కె.హనుమంతరావు, ఆండాలమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి.సత్యనారాయణ, జిల్లా నాయకులు కె.నాగేశ్వర్, కే వైకుంఠం, పి.పాపారావు, పి. తిరుపతి, బి.రాజమౌళి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్‌లు పాల్గొని మాట్లాడారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 3వ విడత ఎన్నికల ప్రక్రియ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్,డిసెంబర్ 17, ప్రజా జ్యోతి** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడత ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు, 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలలో 1 లక్ష 6 వేల 889 మంది ఓటర్లు ఉండగా 87.78 శాతంతో 93 వేల 822 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నికలు



నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటల వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ఎన్నికలలో గెలుపొందిన వారు విజయోత్సవ వేడుకలు నిర్వహించకూడదని తెలిపారు. గ్రామపంచాయతీ నూతన కార్యవర్గం సమన్వయంతో గ్రామీణ స్థాయి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా 3వ విడతలలో పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారుదఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్

**జన్నారం,డిసెంబర్17(ప్రజాజ్యోతి):** ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని కొత్తపేట గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బి.ఆర్.ఎస్ అభ్యర్థి పవార్ దినేష్ నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు తోడు ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందున బుధవారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ గెలిచిన సర్పంచ్ లు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామాలాభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# ముప్పై సంవత్సరాల తర్వాత సాలెగూడలో కాంగ్రెస్ ఘన విజయం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:** సాలెగూడ గ్రామ రాజకీయాల్లో ముప్పై సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం లభించింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుంరం వందన ప్రజల విశ్వాసాన్ని పొందుతూ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ విజయంతో సాలెగూడలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. గ్రామ అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం కుంరం వందన చేసిన కృషికి ప్రజలు ఈ విజయం ద్వారా మద్దతు పలికినట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు అభినందనలు - కే. విశ్వ ప్రసాదరావు



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:** మొదటి విడత, రెండో విడత మరియు మూడో విడతగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అన్ని అభ్యర్థులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు మాజీ డీసీసీ అధ్యక్షులు కే. విశ్వ ప్రసాదరావు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు అందించి, పార్టీ విజయానికి సహకరించిన ప్రతి గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల ఆశీర్వాదంతోనే పార్టీకి ఈ స్థాయిలో విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. అదేవిధంగా, పార్టీ గెలుపు కోసం రాత్రి%-%పగలు తేడా లేకుండా అహర్నిశలు కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సేవలను ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. వారి అంకితభావం, కృషి వల్లే కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో మరింత బలపడిందని కే. విశ్వ ప్రసాదరావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## మందమర్రి మండలంలో కాంగ్రెస్ పతనానికి కారణం పార్టీ ఇంచార్జులే -కార్యకర్తల ఆవేదన

**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:** మండలంలో కాంగ్రెస్ పార్టీ పడిపోతున్న దుస్థితికి ఎవరు కారణమో కార్యకర్తలు బహిరంగంగానే వేలెత్తి చూపుతున్నారు. పార్టీకి బాధ్యత తీసుకున్న ఇంచార్జులే కాంగ్రెస్ వైఫల్యానికి మూలమని మండలవ్యాప్తంగా ఎద్దేవాలు వినిపిస్తున్నాయి. నాయకత్వ వైఫల్యం %-% ప్రజల్లోకి వెళ్లని ఇంచార్జులు పార్టీ ఇంచార్జులు మండల ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాల్సిన సమయంలో, గడపగడపకు వెళ్లి ఓటర్ల హృదయాలుగెలుచుకోవాల్సిన సమయంలో వారు కానరాకుండా పోయారని కార్యకర్తలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజల వద్దకు వెళ్ళకుండా మొబైల్ రాజకీయాలు చేస్తే పార్టీ ఎలా గెలుస్తుంది అన్న చర్చ బలంగా వినిపిస్తోంది. డబ్బులు ఖర్చు చేయటానికి ముందుకురాని నేతలు ఎన్నికలు దగ్గర పడితే ప్రతి పార్టీ ప్రచారానికి నిధులు కేటాయిస్తుంది. కానీ కాంగ్రెస్ నేతలు డబ్బులు పెట్టడానికి ముందుకురాకపోవడంతో గ్రౌండ్ లో కార్యకర్తలు తీవ్రంగా కుంగిపోయారని తెలుస్తోంది. పోస్టర్లు, బెనర్లు, వాహనాల ఖర్చుకూడా లేకపోవడంతో ప్రచారం పూర్తిగా వైఫల్యం చెందిందని వాపోతున్నారు. ఎన్నికల్లో ప్రజాదరణ ఉన్న నాయకుల హాజరు అత్యంత కీలకం. కానీ ఈసారి మండల కాంగ్రెస్ ప్రచారంలో కీలక నేతలు పాల్గొనకపోవడం, సమావేశాలకు రావకపోవడం, ప్రజల్లో ఉత్సాహం పెంచకపోవడంతో పార్టీ బలం నేలచూపు చూసిందని కార్యకర్తలు మండిపడుతున్నారు.

**ఓవర్ కాన్ఫిడెన్స్ తో పాడయిన సమీకరణాలు**

మందమర్రి మండల కాంగ్రెస్ నేతలు 'ఇక్కడ మనకే గెలుపు ఖాయం' అన్న అతి నమ్మకంతో ప్రచారాన్ని లైట్ గా తీసుకున్నారని మండలంలో చర్చ. ప్రత్యర్థుల వ్యూహాలు అర్థం చేసుకోవడంలో, ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ఓవర్ కాన్ఫిడెన్సే పార్టీ శవపేటికలో చివరి గుదిగిల్లుగా మారిందని కార్యకర్తలు వ్యాఖ్యా నిస్తున్నారు. వైఫల్యంతో కార్యకర్తల మనోధైర్యం ఛిన్నాభిన్నం రోజంతా శ్రమించి పని చేసే సాధారణ కార్యకర్తలే చివరకు నిస్పృహకు గురవుతున్నారు. 'మమ్మల్ని గుర్తించే నాయకుడు లేదు', 'మా శ్రమకు విలువ లేదు', 'పార్టీ ఇంచార్జుల వైఖరి వల్లే మండల కాంగ్రెస్ పతనం వచ్చింది' అంటూ వారి వేదన బయటపడుతోంది.

## మంచిర్యాల జిల్లాలో మూడో విడత సర్పంచ్ ఎన్నికల పోలింగ్ శాతం 87.78

**ప్రశాంతంగా జరిగిన ఎన్నికలు**

**మంచిర్యాల ,17,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లాలో బుధవారం 5 మండలాలు అనగా భీమారం, చెన్నూర్, జైపూర్ ,కోటపల్లి , మందమర్రి లలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 87.36 శాతం ఓటింగ్ నమోదయిందని జిల్లా పంచాయతీ ఆఫీసర్ మరియు డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అధికారి వివరాలను విడుదల చేశారు. బుధవారం జరిగిన మూడో విడత ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ ఎన్నికల సరళిని నిశితంగా పరిశీలించి అన్ని ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ అంబర్ కుమార్ ఝా కూడా ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతల విషయంలో పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ అన్ని విధాల ఆదేశాలు జారీ చేస్తూ పర్యవేక్షించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడో విడత జరిగిన ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే.. భీమారం మండలంలో పురుషులు 5,653, మహిళలు 5,894, మొత్తం 11,547 మంది ఓటు హక్కును వినియోగించుకోంగా ఇక్కడ 87.19 శాతం ఓటింగ్ నమోదయింది. చెన్నూరు మండలంలో 11,352 మంది పురుషులు, 11,576 మంది మహిళలు ఓటింగ్ పాల్గొనగా మొత్తం 22,928 మంది ఓటు హక్కు



వినియోగించుకోగా ఇక్కడ 87.84 పాదం ఓటింగ్ నమోదు అయింది. జైపూర్ మండలంలో పురుషులు 13,175 మంది, 13,101 మహిళలు మొత్తంగా 26,277 ఓటింగ్ లో పాల్గొనగా 85.80 శాతం ఇక్కడ నమోదయింది. ఇక కోటపల్లి మండలంలో 11,546 మంది పురుషులు, 11,709 మహిళలు మొత్తంగా 23,255 అది ఓటింగ్లో పాల్గొనగా 89.65 శాతం ఓటింగ్ నమోదు అయింది. మందమర్రి మండలంలో పురుషులు 4,854, మహిళలు 4,960 మొత్తం 9,815 మొత్తం తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇక్కడ 88.21 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు అధికారి ప్రకటించారు . ఓవరాల్ గా చూస్తే ఈ 5 మండలాల్లో ఈరోజు పురుషులు 46,580 మంది ,మహిళలు 47,240, తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఓవరాల్ గా 87.78 శాతం ఈ ఐదు మండలాల్లో నమోదు అయినట్లు తెలిపారు .

## తాటిపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం...

**గ్రామాభివృద్ధియే ప్రధాన లక్ష్యం౹ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్...**

**చింతలమానేపల్లి:డిసెంబర్ 17,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తాటిపల్లి గ్రామపంచాయితీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బడగే సంతోష్, ఉప సర్పంచ్ డోంగ్రే కేశవ్ రావు మరియు వార్డ్ మెంబెర్స్ చాప్లే తిరుపతి, అలోనే సాగారిక, బర్మగాడే కవిత, సత్తార్ వైశాలి, వీర్గండే పురుషోత్తం, కోయిపరే అమోల్ మరియు స్వల్ప ఓట్లతో ఓడిపోయిన వార్డు మెంబర్ రోహినే సుమన్ బాయి, గొమాసి తులసి బాయి, ఫుల్మారే సంజయ్ లను ఉమ్మడి జిల్లా ఎంఎల్సి దండే విఠల్ సన్మానించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ సభ్యులు కొత్త ఉత్సాహంతో అధికార పార్టీ తో కలిసి



పనిచేసి గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస సదుపాయాలు అయిన తాగునీరు సరఫరా మరియు డ్రైనేజ్ వ్యవస్థ ఎస్సి ఎస్టి వాల్మీకి కమిటీ హాల్ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ముప్పై సంవత్సరాల తర్వాత సాలెగూడలో కాంగ్రెస్ ఘన విజయం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:** సాలెగూడ గ్రామ రాజకీయాల్లో ముప్పై సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం లభించింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుంరం వందన ప్రజల విశ్వాసాన్ని పొందుతూ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ విజయంతో సాలెగూడలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. గ్రామ అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం కుంరం వందన చేసిన కృషికి ప్రజలు ఈ విజయం ద్వారా మద్దతు పలికినట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విజయం అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించగా, కుంరం వందన మాట్లాడుతూ ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఫలితం సాలెగూడ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు.

## వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పింఛను దారుల దినోత్సవం



**మంచిర్యాల ,17,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ):** జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని మంచిర్యాల "కలెక్టరేట్ ఏరియా వాకర్స్ హెల్త్ క్లబ్"ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్రాంత అటవీ శాఖ సూపరింటెండెంట్, టీఎన్జీవోస్ పూర్వ మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, ప్రధాన కార్యదర్శి కస్తూరి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ, సీనియర్ ప్రభుత్వ పింఛను దారులను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు,సమాజంపై ఉందన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రేపటి పింఛను దారుడే కావున వారికి అన్ని విధాలుగా సహకరించడం, వారి హక్కులను కాపాడటం సమాజం,నేటి యువత పై ఉందన్నారు. పింఛనుదారులను గౌరవ ప్రదమైన వాతావరణంలో ప్రశాంతంగా వారి యొక్క జీవనాన్ని కొనసాగించడానికి కుటుంబ సభ్యులు,యువత సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ హెల్త్ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి,సిజ్జు, వెంకటేశం,వియాన్, ప్రేమ్,రమేష్, వివిధ వాకర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## తండ్రి బైక్ కొనియ్యలేదని యువకుడి ఆత్మహత్య

**ఖానాపూర్ డిసెంబర్ 17( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ మండలంలోని కొమ్ముతాండకు చెందిన యువకుడు బుఖ్య వెంకటేష్ తన తండ్రి బైక్ కొనియ్యలేదని మనస్థాపం చెంది పురుగుల మందు బంగారం సాయంత్రం తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా బుధవారం ఉదయం 11 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై జ్యోతి మని తెలిపారు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవాన్ని పోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించామని తండ్రి బలిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునికేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



**విజయం అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించగా, కుంరం వందన మాట్లాడుతూ ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తానని హామీ ఇచ్చారు.**

**వాంకిడి డిసెంబర్,18.(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండలం చౌపన్ గూడ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ గంగరాజ్ భీమన్న దేవరకుప్పాదేవి భీమన్న జాతర మహోత్సవం సందర్భంగా కబ్బడి పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, క్రీడాభిమానులకు నిర్వాహకులు హృదయపూర్వక స్వాగతం పలికారు.కబడ్డీ పోటీలను చౌపన్ గూడ గ్రామ స్థానిక సర్పంచ్ దుర్వ జైనుబాయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ, కొలం సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం జల్పాత్ రావులు అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ పోటీల్లో చౌపన్ గూడ గ్రామం నుంచి, వాంకిడి మండలం పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. జాతర సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమాలు గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## బాబాపూర్ సర్పంచ్‌గా సత్రవేణి రాజన్న ఘనంగా విజయం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సత్రవేణి రాజన్న సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. విజయం వెలువడిన వెంటనే సత్రవేణి రాజన్న అనుచరులు గ్రామంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, సందడి నెలకొంది. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానని నూతన సర్పంచ్ సత్రవేణి రాజన్న హామీ ఇచ్చారు.

## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ తొలి అడుగు రహదారి మరమ్మతులు

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:** వాగు నుంచి శ్మశాన వాటిక వరకు గుంతలుగా మారిన రహదారిని నూతన గ్రామ సర్పంచ్ క్రిష్ణజీ ఉప సర్పంచ్ సంతోష్ బుధవారం మరమ్మతులు చేయించారు. ఈ రహదారి అధ్వాన్న స్థితిలో ఉండటంతో రైతులు పత్తి రవాణా చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను గమనించిన సర్పంచ్ గారు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. రోడ్డు బాగు చేయడంతో రైతులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందని గ్రామస్తులు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ చర్యలను గ్రామ ప్రజలు అభినందించారు.



# దేశ భద్రతకు ముప్పుగా 'శాంతి బిల్లు' పార్లమెంట్‌లో ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**మంచిర్యాల, 17,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** అణుశక్తి రంగంలో ప్రైవేట్ సంస్థలకు బాధ్యతలను అప్పగించేలా తీసుకొచ్చిన 'శాంతి బిల్లు' దేశ భద్రత, ప్రజల భద్రతకు తీవ్రమైన ప్రమాదమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ బుధవారం పార్లమెంట్‌లో తీవ్రంగా విమర్శించారు. బిల్లుపై చర్చ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, శాంతి బిల్లు అని పేరు పెట్టారు గానీ, ఇందులోని అంశాలు దేశానికి అశాంతిని తెస్తాయని, అణు ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని అన్నారు. సరఫరాదారులపై బాధ్యత తొలగిస్తే ప్రజల ప్రాణాలకు ఎవరు గ్యారంటీ ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశంలో ఉగ్రవాద దాడులు, నిరుద్యోగం, రూపాయి విలువ పతనం, ఇండిగో వంటి కార్పొరేట్ సంక్షోభాలపై ప్రభుత్వం జవాబుదారీతనం చూపడం లేదని విమర్శించారు. గత 11 ఏళ్లుగా ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు సమాధానం ఇవ్వలేదని అన్నారు.ఫ్రాన్స్, రష్యా, చైనా, దక్షిణ కొరియా వంటి దేశాల్లో అణుశక్తి పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉందని గుర్తు చేస్తూ, భారత్‌లో ఈ కీలక రంగాన్ని ప్రైవేట్ చేతుల్లో పెట్టడం ప్రమాదకరమని స్పష్టం చేశారు.అణు ప్రమాదం ఉద్దేశాన్ని చూడదని, అది ప్రైవేట్ ప్లాంటా, ప్రభుత్వ ప్లాంటా అన్న తేడా లేకుండా తరాల భవిష్యత్తును నాశనం చేస్తుందని, బాధ్యత చట్టాన్ని బలహీనపరచడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే అని ఎంపీ హెచ్చరించారు. అదానీ గ్రూప్ అణుశక్తి రంగంలో ఆసక్తి చూపిన వెంటనే ఈ బిల్లు రావడం యాదృచ్ఛికమా? అని ప్రశ్నించిన ఎంపీ, గత పదేళ్ల తప్పిదాల నుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలని సూచించారు.ప్రైవేటీకరణ అణుశక్తి రంగంలో ప్రపంచవ్యాప్తంగా విఫలమైందని పేర్కొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఈ బిల్లును పునఃపరిశీలించి ప్రైవేట్ సంస్థలు, సరఫరాదారులపై కఠిన బాధ్యతలు విధించాలని డిమాండ్ చేశారు.

# సిర్పూర్(టి)3వ వార్డ్ అభివృద్ధే ముఖ్య లక్ష్యంగా పనిచేస్తా.

## 3వ వార్డ్ సభ్యురాలు పర్వీన్ బేగం అమీన్ ఉద్దీన్



**డిసెంబర్ 17, సిర్పూర్(టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని 3వ వార్డు స్థానానికి పోటీ చేసిన పర్వీన్ బేగం అమీనుద్దీన్ ఘన విజయం సాధించి 3వ వార్డ్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం వారు గెలిపించిన 3వ వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో గెలిపించి 3వ వార్డుకు సేవలు చేయడానికి అవకాశం కల్పించారని అన్నారు 3వ వార్డ్ సభ్యురాలు పర్వీన్ బేగం అమీనుద్దీన్ మాట్లాడుతూ నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించిన 3వ వార్డ్ ప్రజలతో పాటు గ్రామ ప్రజలకు అండగా, తోడుగా,ధైర్యంగా, ఉంటానని అన్నారు.అనునిత్యం అందు బాటులో ఉండి సేవలు అంది స్తానని అన్నారు. 3వ వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు డ్రైనేజీల సమస్యను పరిష్కరి స్తానని అన్నారు.సిసి రోడ్ వేస్తానని అన్నారు.దాంతో పాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.3వ వార్డ్ రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేయడానికి నిరంతరం ప్రజల సలహాలు సూచనలు తీసుకొని వార్డుకు అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి ముందు ఉంటా నని అన్నారు.శక్తి వంచనగా పని చేసి3వ అభివృద్ధే ముఖ్య లక్ష్యం గా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్థంగా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉండి సేవలు చేసి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి



- కొండు బానేష్. మంచిర్యాల జిల్లా
- కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏ ఐ కే ఎస్)

**మంచిర్యాల, 17,డిసెంబర్ (ప్రజాజ్యోతి ):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని మంచిర్యాల జిల్లా కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏ ఐ కే ఎస్) కొండు బానేష్ కోరారు. ఆయన బుధవారం మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త గ్రామీణ ఉపాధి బిల్లును తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ చారిత్రాత్మక చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగా తొలగించడం కేవలం పరిపాలనా మార్పు మాత్రమే కాదని, గాంధీజీ విలువలు, వారసత్వం పట్ల బిజెపి ధిక్కరణను బహిర్గతం చేసే లోతైన ఫాసిస్ట్ సైద్ధాంతిక మార్గదర్శకులు నిజంగా గాడ్సే నిజమైన శిష్యులు అని భారత ప్రజలకు ఇప్పటికే తెలిసిన విషయాన్ని ఈ చర్య ధృవీకరిస్తుందన్నారు. హక్కుల ఆధారిత చట్టాన్ని రద్దుచేసి. దానిని విచక్షణ పథకం గా మార్చడం ద్వారా. ప్రభుత్వం హామీ ఇవ్వబడిన ఉపాధి ఆలోచనను అణగ దొక్కు తోంది గ్రామీణ కార్మికులను అధికారిక కోటలు మరియు కాంట్రాక్టర్ నడిచే యంత్రంగాలా దయకు గురిచేస్తుందన్నారు. వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం అమలు చేసిన ఎంజి ఎన్ ఆర్ ఇ జి ఎ. మన రిపబ్లిక్ చరిత్రలో ఒక ప్రధాన మైలురాయి మరియు పని హక్కు అనే రాజ్యాంగ భావ నకు మూల స్తంభం అన్నారు. ఇది పౌరులందరికీ జీవనోపాధి మార్గాలను అందించడానికి కృషి చేయమని రాష్ట్రాన్ని ఆదేశించే రాష్ట్ర విధాన మార్గదర్శక సూత్రాల నుండి నేరుగా ప్రవహిస్తుందని, ఈ చట్టం గ్రామీణ భారతదేశంలో కనీస వేతనాన్ని సంస్థ గతీ కరించింది మరియు దాని నిబంధనాలను బలహీనపరచడం తప్పనిసరిగా గ్రామీణ కార్మికుల దోపిడీకి దారి తీస్తుందన్నారు. ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ పట్టణ ప్రాంతాలలో, విద్యావంతులలో ఉద్యోగాలను నాశనం చేస్తున్న సమయంలో గ్రామీణ భారతదేశంలో దాని దృష్టి మరియు రక్షణలను నాశనం చేయకుండా. పట్టణ ప్రాంతాలకు ఎంజి ఎన్ ఆర్ ఇ జి ఎ పరిధిని విస్తరించడం ఈ సమయంలో ఎంతో అవసరమని అన్నారు.

# 9 కార్మిక సంఘాలు ఏకమై ఉద్యమ జేఏసీ కి రావాలని పిలుపునిచ్చిన ఏఐటీయూసీ

- ఇప్పుడు ఐక్యతారాగం అందుకోవడంలో మతులబు ఏమిటి..?
- టి. మనీ రామ్ సింగ్,కన్వీనర్, సింగరేణి కార్మిక సంఘాలఐక్యవేదిక(బెల్లంపల్లి రీజియన్)



**మంచిర్యాల ,17,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ):** అక్టోబర్ 19 కంటే ముందు నుంచి విప్లవ కార్మిక సంఘాలతో పాటు మిగతా కార్మిక సంఘాలను కలుపుకొని సేవ్ సింగరేణి, సింగరేణి పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలకు రావాలని లేఖలు రాసిన స్పందించని ఏఐటియుసి గత, ప్రస్తుత, ప్రభుత్వాల హాయంలో జరిగిన బొగ్గు బ్లాక్ ల వేలం పాటల కు వ్యతిరేకంగా పోషించిన పాత్ర ఏమిటి, జాతీయ సంఘాలుగాఎందుకు అడ్డుకోలేకపోయారని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక(బెల్లంపల్లి రీజియన్) నాయకులు బుధవారం ప్రశ్నించారు. మణుగూరు పి.కే ఒసి-2, డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్ ను వేలం పాటల నుంచి మినహాయించి సింగరేణికే బేషరతుగా కేటాయించాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక(బెల్లంపల్లి రీజియన్) కన్వీనర్ టి. మనీ రామ్ సింగ్, ఇతర నాయకులు డిమాండ్ చేశారు . సింగరేణి పరిరక్షణ కోసం, సేవ్ సింగరేణి పిలుపుతో తొమ్మిది కార్మిక సంఘాలు, అక్టోబర్ 2025 నుంచి దాదాపు 4,5, దఫాలుగా కలిసి వచ్చే కార్మిక సంఘాలతో, సింగరేణి గనుల వేలం పాటలు ఆపాలని, నాలుగు లేబర్ కోడ్, రద్దు చేయాలని, నూతన భూగర్భ ఘనలు ఏర్పాటు చేయాలని. తదితర కార్మిక వర్గం దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు . సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను, బి ఎం ఎస్ ను మినహాయించి నాలుగు జాతీయ కార్మిక సంఘాలను ఈ పోరాటాలకు పెద్దన్న పాత్ర పోషించాలని సమావేశాలకు వచ్చి చర్చించాలని సింగరేణి పరిరక్షణకు ఐక్య పోరాటాలు శరణ్యమని కోరామన్నారు . అయినప్పటికీ ఏఐటియుసి ఉలుకు పలుకు లేకుండా, రాసిన లేఖలకు వస్తామని గాని,రామని గాని చెప్పకుండా దాటవేత ధోరణి అవలంబించిందని, ఓవైపు 9, సంఘాలతో ఏర్పడ్డ సేవ్ సింగరేణి జేఏసీ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సింగరేణిలో ఉద్యమాలు చేస్తుండగా, అందరితో కలిసి రాకుండా వేరు కుంపటి పెట్టుకుని యజమాన్యం మెప్పుకోసం పోరాటం ఫోజులు కొట్టారన్నారు .వాస్తవానికి దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ లను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని, పైగా చిన్న సంఘాలతో మేము కలవడం ఏమిటని వాళ్లతో మేము ఉద్యమాల్లో పాల్గొనడం ఏమిటని విర్రవీగడం ప్రైవేటీకరణ కాంట్రాక్టుకరణ పట్ల సింగరేణి పరిరక్షణ పట్ల వీరకున్న చిత్తశుద్ధి ఏ పాటిదో కార్మిక వర్గం అర్థం చేసుకోవచ్చున్నారు. అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినలేదు ఆ గనులను ఆపలేకపోయాం మేమే పోరాట వీరులం అని కార్మిక వర్గానికి చెప్పుకొని కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టించడానికి, పబ్బం గడుపుకోవడం కోసం చేసే ప్రయత్నమే ఇది తప్ప సింగరేణి పరిరక్షణ పట్ల వీరికి ఏ కోశానా చిత్తశుద్ధి లేదని, ఉంటే గనక 9 కార్మిక సంఘాలు లేఖలు రాసినప్పుడే స్పందించేవారని, సింగరేణి వ్యాప్తంగా ఒక మహోద్యమం నడిచేదని, ఒంటెత్తు పోకడలతో, చిన్నవైన పెద్దవైన సింగరేణి పరిరక్షణ కోసం కలుపుకొని పోవాలనే నైతికత, జాతీయ కార్మిక సంఘాలకు ముఖ్యంగా ఏఐటియుసి లాంటి వారికి లేకపోవడం విచిత్ర మన్నారు .ఈరోజు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన కార్మికు ఉద్యమం అవసరమై ఉన్నదని, చిన్న పెద్ద అనే ఈగోలకు పోకుండా మిలీ టెంట్ కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాల్సినటువంటి అవసరం ఉన్నదని, దీనికి అన్ని కార్మిక సంఘాలకు పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే ఒక బలమైన నిర్మాణం అవసరమై ఉన్నదన్నారు. జాతీయ కార్మిక సంఘాలు ముఖ్యంగా ఏఐటియుసి, సిఐటియులు, లెఫ్ట్ ఓరియంటేషన్ కలిగిన కార్మిక సంఘాల పట్ల, పెద్ద సంఘాల మని వివక్ష విడనాడి ఇప్పటికైనా సింగరేణి పరిరక్షణ కోసం కలిసి రావాలని కోరుతున్నామన్నారు. ఎన్ని పాలకవర్గ పార్టీలతో ఓట్లు సీట్లు పంచుకున్న పొత్తులు పెట్టుకున్న దేశవ్యాప్తంగా వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను విధానాలను మార్పులను ఏఐటీసీతో పాటు జాతీయ సంఘాలు ఏవి కూడా అడ్డుకోలేకపోయాయి అనేది వాస్తవ సత్యం అని ,రాష్ట్ర ప్రభుత్వం కూడా బేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను, రాష్ట్రంలో రద్దు చేయాలని, సింగరేణి ఎక్స్ప్లోరేషన్ చేసిన బొగ్గునిక్షేపాలున్న అన్ని బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో టీ. మణి రామ్ సింగ్ (టి ఎన్ టి యు సి ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎం డి చాంద్ పాషా, (ఇఫ్టూ ) రాష్ట్ర కార్యదర్శి. అంబాల మహేందర్ రాష్ట్ర నాయకులు (ఎస్ జి కే ఎస్ ) సింగరేణి గని కార్మిక సంఘం. నీరేటి రాజన్న రాష్ట్ర గౌరవ అధ్యక్షులు (టి ఎస్ యు ఎస్ )ఎం . పోచ మల్లు(ఏ ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కార్యదర్శి గోగర్ల శంకర్ రాష్ట్ర నాయకులు (టి యు సి ఐ ) తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు వేసి వార్డు సభ్యుడుగా మెజార్టీతో ఎన్నుకున్న ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు



**డిసెంబర్ 17,సిర్పూర్(టి)నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని 6వ వార్డు మెంబర్ గా బనర్కర్ సాయి ఘనవిజయం 6వ వార్డులో సభ్యుడు స్థానాన్ని కైవాసం చేసుకున్నారు. అనంతరం వారు గెలిపించిన వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి వార్డు ప్రజలకు సేవలు అందించే అవకాశం ఇచ్చారని అన్నారు. అనంతరం 6వ వార్డ్ సభ్యులు బనర్కర్ సాయి మాట్లాడుతు.. నన్ను నమ్మి నాపై విశ్వాసంతో ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీ తో గెలిపించిన 6వ వార్డు ప్రజలకు అండగా తోడుగా,ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలుచేస్తానని అన్నారు 6వ్ వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు వేస్తానని అన్నారు. డ్రైనేజీల సమస్యలు లేకుండా చూస్తానని 6వ వార్డులో పిసి రోడ్ల వేసి అన్ని రకాల సౌకర్యం కల్పిస్తా నని అన్నారు. దాంతోపాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ప్రజల సలహాలు సూచనలు తీసుకొని 6వ వార్డును అభివృద్ధి చేయడా నికి శక్తి వంచనగా పని చేసి పార దర్శకతతో,జవాబుదారీతనంతో నిస్వార్ధంగా వార్డుఅభివృద్దే ముఖ్య లక్ష్యంగా ప్రజలకు అండ గా ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చు కుంటానని అన్నారు.

# సిర్పూర్(టి)1వ వార్డ్ అభివృద్దే ముఖ్య లక్ష్యంగా పనిచేస్తా

ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు

1వ వార్డ్ స్థానాన్ని మెజార్టీతో కైవాసం చేసుకున్న నూతన వార్డ్ మెంబర్ మూక్రం హుస్సేన్



**డిసెంబర్ 17,సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని 1వ వార్డు సభ్యుని స్థానానికి పోటీ చేసిన ముక్రమ్ హుస్సేన్ అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఘన విజయం సాధించి 1వ సభ్యుడి స్థానాన్ని కైవాసం చేసుకున్నారు. అనంతరం వారు గెలిపించిన 1వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి 1వ వార్డుకు సేవలు చేయడానికి అవకాశం కల్పించారని అన్నారు 1వ వార్డ్ సభ్యుడు ముక్రాం హుస్సేన్ మాట్లాడుతూ..నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించిన 1వ వార్డ్ ప్రజలతో పాటు గ్రామ ప్రజలకు అండగా, తోడుగా,ధైర్యంగా, ఉంటానని అన్నారు. అనునిత్యం అందు బాటులో ఉండి సేవలు అంది స్తానని అన్నారు. 1వ వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు డ్రైనేజీల సమస్యలను పరిష్కరి స్తానని అన్నారు. పిసి రోడ్ వేస్తానని అన్నారు. దాంతో పాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. 1వ వార్డ్ రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేయడానికి నిరంతరం ప్రజల సలహాలు సూచనలు తీసుకొని వార్డుకు అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి ముందు ఉంటా నని అన్నారు. శక్తి వంచనగా పని చేసి అభివృద్దే ముఖ్యలక్ష్యంగా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్ధంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉండి సేవలు చేసి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.ఐ

# చోరపెల్లిలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:** చోరపెల్లి గ్రామ పంచాయతీలో జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చీట్ల నారాయణ ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఉన్న కమ్మరి పెంటయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బలంగా నిలిపి విజయానికి కృషి చేయడం విశేషం. ఉప సర్పంచ్ పదవికి జరిగిన పోటీలో చీట్ల నారాయణకు గ్రామ ప్రజల నుంచి విస్తృత మద్దతు లభించడంతో ఆయన స్పష్టమైన మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొని, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. విజయం అనంతరం చీట్ల నారాయణ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సర్పంచ్ కమ్మరి పెంటయ్యతో కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ విజయం చోరపెల్లిలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత పెంచిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు



# స్థానిక భరిలో చెయ్యిచ్చారు..

ఇంచార్జీల తీరుతో మండిపడి పలువురు అధికారపార్టీ నేతలు చెన్నూరు మండలంలోనే 20కి పైగా గ్రామాల్లో రెబల్ అభ్యర్థులు సర్పంచ్ భరిలో నిలవగా మంత్రికి తలకు మించిన భారమై నేడు ఎన్నికల ఫలితాల్లో తీవ్ర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఖరీదైన బహుమతులు, డబ్బు, మద్యం వంటి ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెట్టాలని భరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా విశ్వప్రయత్నాలు ఫలితం చూపించకపోగా అనూహ్యంగా నియోజకవర్గంలో 30కి పైగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులతో పాటు మరో ముప్పై గ్రామాల్లో కాంగ్రెస్ రెబల్, స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందగా, కేవలం 50శాతం గ్రామాల్లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గొలుపొందడంతో మంత్రి తన మార్క్ ను అందుకోలేకపోయాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కొంపముంచిన కాంగ్రెస్ రెబల్స్**

ఇంచార్జీల తీరుతో విసిగి పలువురు అధికార పార్టీ ఆశావాహులు ఎన్నికల భరిలో నిలవడమే కాంగ్రెస్ పార్టీ కొంపముంచిందనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. దాదాపు 30కి పైగా గ్రామాలను స్వతంత్ర అభ్యర్థులు కైవసం చేసుకోగా, కాంగ్రెస్ పార్టీ గెలిచిన 50శాతం గ్రామాల్లో సైతం అంతంత మాదిరి మెజారిటీతో మాత్రమే గొలుపొందిందంటే అధికారపార్టీ గెలుపుపై రెబల్స్ ప్రభావం చూపిందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరో పక్క మూడో విడత స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ దాదాపు 30కి పైగా గ్రామాలను కైవసం చేసుకొని పార్టీ గ్రాఫ్ ను మరింతగా పెంచుకోవడంతో పాటు నియోజకవర్గ ప్రజల దృష్టిని మరింతగా ఆకర్శిస్తోందనే అభిప్రాయం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ నియోజకవర్గంలో తిష్టవేసి తన రాజకీయ ఎత్తుగడలతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజం రేకేస్తుండగా, పలువురు అధికారపార్టీ నేత కక్కుర్తి కారణంగా కాంగ్రెస్ గ్రాఫ్ నియోజకవర్గంలో పడిపోతుందని, నియోజకవర్గంలోని కార్యకర్తల బాగోగులు చూసుకోకుండా మండల ఇంచార్జిలను మాత్రమే నమ్ముకుంటున్న కారణంగా ఇలాంటి దుస్థితి నెలకొంటుందని, మంత్రి ముఖ్య అనుచరులుగా చెప్పుకుంటున్న బడా నేతలే చెన్నూరు మండలం వెంకంపేట, కిష్టంపేట, కోటపల్లి మండలంలోని సిర్సా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించులేక పోయారని, కనీస ఓటు బ్యాంకు లేని వారికే ప్రాధాన్యత ఇస్తుండడంపై పలు రకాలుగా కార్యకర్తలు చర్చించుకుంటున్నారని, ఇదే తీరు కొనసాగితే రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో ఇలాంటి దుస్థితే నెలకొంటుందని, ఇకనైనా పైనలున్న నేతలపై కాకుండా పార్టీ కోసం పని చేసే నిజమైన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికార పార్టీ నేతలు అభిప్రాయ పడుతున్నారు.

# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర
# కేంద్రం బిల్లులు వెంటనే ఉప సంహరించుకోవాలి

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**


**డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్**

**ఆదిలాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు ఒక వరంగా ప్రా రం భించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకా న్ని పేదల నుంచి దూరం చేసి నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని, కేంద్రం ఉపాధి హామీ పథకంపై పార్లమెంట్ లో పెట్టిన బిల్లుల ను వెంటనే ఉపసంహరించు కోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, డిసి సి అధ్యక్షుడు నరేష్ జాదవ్ డిమాండ్ చేశారు. ఉపాధి హా మీ పథకం పేరును మార్చడం ద్వారా దాని ఆత్మ, స్ఫూర్తిని చంపే ప్రయత్నం చే స్తున్నారని ఆరోపిస్తూ ఏఐసిసి,టీపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఆది లాబాద్ జిల్లా కేంద్రంలో బుధ వారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ కమి టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ తో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రె స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నా రు. జిల్లా కేంద్రంలోని తెలంగా ణ చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభు త్వం తీరుకు వ్యతిరేకంగా ని నాదాలు చేస్తూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథ కానికి ఉరి తాడు బిగిస్తోందని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సు జాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, వ ర్కింగ్ ప్రెసిడెంట్ భూ పెల్లి శ్రీధ ర్, గుడిహత్నూర్ మండల అ ధ్యక్షులు మల్యాల కరుణాకర్, టౌన్ అధ్యక్షులు గుడిపెల్లి నగే ష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు చరణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, వా సిం రంజాని, అదేళ్లు, వాసిం, అసిఫ్, మోసిన్, దోసలి సంతో ష్, అలీం , రొడ్డ ప్రదీప్, ఫహీ మ్, గంగన్న, ఆరే గంగన్న,రవి, రహీం, రహీంఖాన్ తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా నేతలు మాట్లాడుతూ చ ట్టంలో మార్పులు అవసరమై తే రాష్ట్ర ప్రభుత్వాలతో ఎందు కు చర్చించలేదని ప్రశ్నించారు. పార్లమెంటులో హడావుడిగా బిల్లులు ప్రవేశపెట్టడం ప్రజా స్వామ్య విరుద్ధమని అన్నారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకా నికి నిధులు తగ్గిస్తూ కుంటి సా కులు చెబుతున్నారని, రాష్ట్రా లకు రావాల్సిన నిధులను వి డుదల చేయకుండా కేంద్రం త న అవసరాలకు విని యోగి స్తోందని ఆరోపించారు. సెస్ ల పేరుతో రాష్ట్రాలను దోచుకుం టూ, 40 శాతం భారం రాష్ట్రా లపై మోపుతోందన్నారు. గాంధీ జీ పేరును పథకం నుంచి తొల గించడం దుర్మార్గమని, గాంధీ ని అవమానపరచడమేనని మండిపడ్డారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనను మరింత తీవ్రతను చేస్తామని హెచ్చరించారు.

## ఇంకా మీ గొలుసు రాతలకు సెలవు



**మామడ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):** వైద్యులు మందుల చీటీ పై రాసే రాత అంత సులువుగా అర్థం కాదు. మందుల దుకాణదారులు తప్పు రోగులు ఆ అక్షరాలను చదవలేక ఇబ్బంది పడే సందర్భాలు అనేకం. ఇకపై మందుల చీటీపై డాక్టర్లు స్పష్టంగా రాయాల్సిందే అని 'జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) సోమవారం ఆదేశించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల వైద్యవిద్య సంచాలకులతో పాటు అన్ని వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లకు, డైరెక్టర్లకు దీనిపై మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రతి బోధనాసు పత్రిలో తప్పనిసరిగా 'డ్రగ్స్, థెరప్యూటిక్స్ కమిటీ' (డీటీసీ) ఏర్పాటు చేసి... తాము జారీ చేసిన ఆదేశాలు అమలయ్యేలా చూడాలని సూచించింది. ఇది రాజ్యాం గంలో ఆర్టికల్ 21కి లోబడి ఆరోగ్య హక్కు (రైట్ టు హెల్త్) కిందకు వస్తుందని.. గతంలోనే వైద్యుల చేతి రాత అర్థమయ్యేలా స్పష్టంగా ఉండాలని కోర్టులు ఉత్తర్వులిచ్చాయని పేర్కొంది.

## పెన్షనర్ల అనుభవం ఎంతో విలువైంది

**సీనియర్ సివిల్ జడ్జి రాధిక వెల్లడి**



**ఖానాపూర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** తమ వృత్తి ధర్మాలతో జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని విధులు నిర్వర్తించి పెన్షనర్లుగా కొనసాగుతున్న వాళ్ల సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత ఉందని సీనియర్ సివిల్ జడ్జి రాధిక అన్నారు. బుధవారం నిర్మల్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు విశిష్ట అతిథులుగా జిల్లా ఖజానా అధికారి సరోజన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తో పాటు ఎస్టీఓ రమేష్ లో పాల్గొని ప్రసంగించారు.. జిల్లా అధ్యక్షులు ఎం సి లింగన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి పెన్షనర్ల సంక్షేమం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంసీ లింగన్న మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా సామాజిక సేవకులను పాత్రికేయులను మేధావులను రచయితలను ఉద్యోగులను సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ముధోల్ ఎన్నికల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముధోల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఎన్నికల తీరును పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని సూచించారు. సమయానికి ఎన్నికల ప్రక్రియను మొత్తం ముగించాలని పేర్కొన్నారు. ఈ పోలింగ్ కేంద్రం తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ప్రత్యేక అధికారి (ఏడి సర్వే మరియు ల్యాండ్ రికార్డ్) ఆర్. సుదర్శన్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవ కుమార్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పంచా యతీ తుది పోరు- ఊపిరి పీల్చుకున్న అధికారులు

**పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ లు, ఎస్పీ లు**

**ఆదిలాబాద్ జిల్లాలో 77.95%**

**మంచిర్యాలలో 65%**

**నిర్మల్ లో 82.2%**

**ఆసిఫాబాద్ లో 80.83% పోలింగ్ నమోదు**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ పోరు ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ చెదురు ముదురు సంఘటన లు మినహా ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా వ్యాప్తంగా ప్రశాం తంగా పోలింగ్ ముగిసింది. ఉ దయం 7 గంటలకు ప్రారంభ మైన ఈ పోలింగ్ మధ్యాహ్నం వరకు కొనసాగింది. చలి తీవ్ర త ను ఖాతరు చేయకుండా ఓ టర్లు తమ ఓటు హక్కును వి నియోగించుకున్నారు. ఆదిలా బాద్ జిల్లాలో 1,24,880 ఓటర్ల కు గాను 97,350, మంది ఓట ర్లు తమ ఓటు హక్కును విని యో గించుకున్నారు. అంటే 77.95 శాతం మంది ఓటర్లు ఓటు వేశారు. మంచిర్యాల జి ల్లాలో 1,8, 600మంది ఓటర్ల కు గాను 65 శాతం మంది ఓ టు హక్కును వినియోగించు కున్నారు. 1, 50,593 ఓటర్లకు గాను 82.02 శాతం మంది ఓ టర్లు తమ ఓటు హక్కును వి నియోగించు కోగా కొమరంభీ మ్ ఆసిఫాబాద్ జిల్లాలో 1,22, 429 మంది ఓటర్ల కు గానూ 80.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. అనంతరం మ ధ్యాహ్నం రెండు గంటలకు కౌం టింగ్ ప్రక్రియను ప్రశాంత వా తావరణంలో గట్టి పోలీసు బం దోబస్తు మధ్య ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 446 గ్రామ పంచాయ తీలకు 2725 వార్డులకు ఈ ఎ న్నికలు జరిగాయి. కొమురం భీం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవలే పోలీసులు 16 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు పెద్ద ఎత్తున అలజడి సృష్టించేందుకు నక్సలైట్లు వచ్చి ఉంటారని భావించి వారిని అరెస్టు చేసి డిజిపి కి అప్పగించారు అయితే ఇక్కడ ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు ముం దస్తుగా భారీ బందోబస్తు ఏ ర్పాటు చేశారు పోలీసు పహా రాల మధ్య ఎన్నికలు ప్రశాం తంగా జరిగాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మూడు విడతలుగా పంచాయతీ ఎన్ని కలు ప్రశాంతంగా ముగిసి పో వడంతో అధికారులు, పోలీ సు లు ఒక్కసారి గా ఊపిరి పీల్చు కున్నారు.



ఆసిఫాబాద్ నియోజకవర్గం ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికల్లో కుటుంబ సమేతంగా ఓటు వేసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు

# ప్రశాంతంగా మూడవ దశ పంచాయతీ పోలింగ్



**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికలు కూడా సజావుగా,శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో భాగంగా పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తును పర్యవేక్షించారు. భైంసా సబ్ డివిజన్ లోని ముధోల్, బాసర, తానూర్, జౌల(బి),బెల్ తరోడ, దహేగాం, మాహగం, కామోల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్తు, ప్రవేశ%-%నిష్క్రమణ మార్గాలు, బ్యారికేడింగ్, సీసీటీవీ పర్యవేక్షణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అనుకూల వాతావరణం కల్పించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అలాగే పోలింగ్ సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పోలీస్ శాఖ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే వరకు నిరంతర నిఘా కొనసాగిస్తుందని తెలిపారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీన, పోలీసు అధికారులు,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అమ్మ రక్షిత కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో ప్రసవ మరణాల నిర్మూలనకు అమలు పరుస్తున్న అమ్మ రక్షిత కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలో అమ్మ రక్షిత కార్యక్రమం అమలుపై వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రసవ మరణాలు నిర్మూలించేందుకు ఎక్కడా లేనివిధంగా అమలుపరిచిన అమ్మ రక్షిత కార్యక్రమం ప్రారంభించి ఇటీవలి సమస్యల కాలం పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. అమ్మ రక్షిత కార్యక్రమం అమలు ద్వారా ప్రసవ మరణాలు జిల్లాలో గణనీయంగా తగ్గిపోయాయని పేర్కొన్నారు. అమ్మ రక్షిత కార్యక్రమం అమలు చేసి, ప్రసవ మరణాలు తగ్గింపులో కృషి చేసినందుకు గాను, ఇటీవలి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రసవ మరణాల నిర్మూలనలో కావాల్సిన తోడ్పాటు నిరంతరం అందిస్తామని అధికారులకు కలెక్టర్ తెలిపారు. అమ్మ రక్షిత కార్యక్రమంలో గ్రామస్థాయిలో అంగన్వాడీ ఆశ కార్యకర్త మొదలుకొని, జిల్లాస్థాయి ప్రసూతి ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణ, చొరవ వల్ల జిల్లాలో ప్రసూతి మరణాలు గణనీయంగా తగ్గినట్లు వివరించారు. వీరందరిని కలెక్టర్ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. గర్భిణుల ఆరోగ్య సలహాలు, పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన టెలిఫోన్ కాల్ సహాయ సదుపాయం నిరంతరం కొనసాగాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో ప్రసవ మరణాల తగ్గింపుకు అమ్మ రక్షిత కార్యక్రమం అమలుపరిచి, ప్రసవ మరణాలను కట్టడి చేసినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అమలులో కలెక్టర్ ప్రోత్సాహం గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, వైద్యశాఖ అధికారులు గోపాల్ సింగ్, సౌమ్య, సరోజ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సామెతంగా ఓటు హ క్కు వినియోగించుకున్న మాజీ ఎంపీ సోయం బాపూరావు

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలం లోని ఘన్ పూర్ గ్రా మంలో మాజీ ఎంపీ, రాజ్ గోం డ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షు లు సోయం బాపూరావు బుద వారం కుటుంబ సామెతంగా వెళ్లి తమ ఓటును వినియోగిం చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రు విధిగా తమ తమ ఓటు హక్కును వినియోగించు కోవా లన్నారు. గ్రామంలో సర్పంచ్ గా సరైన వారిని ఎన్నుకొని గ్రా మ అభివృద్ధి కి సహకరించు కోవాలన్నారు. వీరి వెంట వారి సతీమణి తో పాటు కుమారు డు సోయం వెంకటేష్ ఉన్నా రు.



# జిల్లాలో ప్రశాంతంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం బైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో కల్పించిన వసతులను చూశారు. పోలింగ్ బూత్ ల వారీగా తిరుగుతూ, జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరుసలో నిలబడ్డ ఓటర్లతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయో, అన్ని వసతులు కల్పించారో లేదో వాకబు చేశారు. ఎన్నికల అధికారులు అన్ని ఫారములను నిర్దేశించిన ప్రొఫార్మాలో పూరించాలని అన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ పూర్తయ్యే వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను సమయానికి అందించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రాంతాన్ని పరిశీలించి, ఓట్ల లెక్కింపు కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారో లేదో చూశారు. ఓటింగ్ పూర్తి అవ్వగానే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నికను పారదర్శకంగా చేపట్టాలని వివరించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ ప్రక్రియను మొత్తం పూర్తి చేయాలని తెలిపారు. వైద్య శిబిరం, సహాయ కేంద్రాలను పరిశీలించారు. ఆ తర్వాత కుబీర్ మండలం మాలేగాం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉన్నాయేమో అని చూశారు. అధికారులకు పలు కీలుక సూచనలు చేశారు.నంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండు దశల్లో ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా పోలింగ్ పూర్తయిందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజలందరూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో పాలుపంచుకున్న అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల కేంద్రం తనిఖీలలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, కుబీర్ ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, తహసిల్దార్ లు ప్రవీణ్ కుమార్, శివరాజ్, ఎంపీడీవోలు నీరజ్ కుమార్, సాగర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తలమడుగు మండలం భరం పూర్‌లో 80 ఏళ్ల వృద్ధుడు తొ లి సారి ఓటు హక్కు వినియో గం




**తలమడుగు, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా తల మడు గు మండలం భరంపూర్ జడ్పీ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో బోలపతి భూమన్న (వయసు 80) తన తొలి పంచాయతీ ఎన్నిక ఓటు హక్కును వినియో గించుకున్నారు.

ఈ ప్రత్యేక సం దర్భానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూమన్న మాట్లాడుతూ ఈ హక్కును వినియోగించడం ద్వారా గౌరవం, సంతోషం పొం దుతున్నానని అన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు విలువైనదని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ సంద ర్భంపై అభినందనలు తెలిపా రు. 80 ఏళ్ల వృద్ధుడు తొలి సా రి పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించడం గొప్ప ఘనత. ఇలాంటి సందర్భాలు ప్రజాస్వామ్యానికి గౌరవం కలి గిస్తాయి అని చెప్పారు. భరం పూర్ గ్రామంలో గత 69 సంవ త్సరాలుగా ఏకగ్రీవంగా పంచా యతీ సర్పంచ్‌గా సేవలందించి న నేపథ్యంలో, భూమన్న మొ దటిసారిగా ఓటు హక్కు విని యోగించడం మరింత ప్రత్యేక తనిస్తుంది. గ్రామస్తులు ఈ ఘ ట్టాన్ని సంతోషంగా స్వీకరించా రు.

# ప్రశాంతంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** మూడవ విడత గ్రామపంచా యతీ ఎన్నికలు ప్రారంభమైన సందర్భంగా ఉదయం 7 గంట ల నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ పోలింగ్ కేం ద్రాలను పరిశీలిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పో లింగ్ కేంద్రాల వద్ద ప్రజలను క్యూలైన్ పద్ధతిని పాటించేలా చూడాలని తెలిపారు. అనవ సరంగా 100 మీటర్లు 200 మీ టర్ల లోపు గుమిగూడి ఉండ కుండా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ కేంద్రాలు లోనికి సెల్ఫో న్లను, వాటర్ బాటిల్స్ ను, ఇం కు బాటిల్లను, అగ్నికి సంబం ధించిన వాటిని అనుమతించ కూడదని తెలిపారు. ఓటర్లు ప్రలోభం కాకుండా ఎలాంటి డబ్బు మద్యం బహుమతులు సరఫరా కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించా రు. 6 మండలాలకు సంబంధిం చిన 5 పోలీస్ స్టేషన్ల కు ప్రత్యే కంగా 5 డిఎస్పి,అదనపు ఎస్పీ స్థాయి అధికారులను కేటా యించి పర్యవేక్షించడం జరు గుతుందని తెలిపారు. ఉద యం నుండి జిల్లాలోని జరుగు తున్న రెండవ విడత పంచా యతీ ఎన్నికలలో 6 మండలా లలోని సుంకిడి, తలమడుగు, రుయ్యాడి, దేవాపూర్ గ్రామాల పంచాయతీ ఎన్నికల తీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీ లించారు.



# అడెల్లి దేవస్థానం వద్ద ఘనంగా మండల పూజ


**సారంగాపూర్, డిసెంబర్ 17,ప్రజా జ్యోతి:** నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ అడెల్లి మహా పోచమ్మ విగ్రహ పున: ప్రతిష్టాపన జరిగి నిన్నటికి 41 రోజులు పూర్తయినందువలన ఆలయం వద్ద మండల పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్టాపన జరిగిన సమయము నుండి దేవాలయంలోపల ఏవైనా స్పృశ అస్పృశ్యత దోషాలు జరిగినట్టయితే అవి తొలగిపోవాలని, ఎక్కడైనా కొత్త విగ్రహాలు ప్రతిష్టిస్తే ఈ పూజ ఆగమ శాస్త్రంలో ఒక భాగమని మరియు విగ్రహాలకు తేజోవృద్ధి కలుగాలని మండల పూజ యొక్క ముఖ్య ఉద్దేశం అని వేద పండితులు శ్రీ గురుమంచి చంద్రశేఖర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, ఇన్చార్జి ఈవో కె. భూమయ్య, మాజీ మంత్రివర్యులు ఇంద్రకరణ్ రెడ్డి, ప్రముఖ పరిశ్రామికవేత్త అల్లోల మురలీదర్ రెడ్డి, సారంగపూర్ సర్పంచ్ కూనేరు భూమన్న,అడెల్లి గ్రామ సర్పంచ్ దండు సాయన్న, యాకర్ పెల్లి సర్పంచ్ వడ్లకొండ దివ్య నవీన్,మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అట్ల మైపాల్ రెడ్డి, ధర్మకర్తల మండలి, భక్తులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు షేక్ ముజాహిద్ కు ఉత్తమ సేవా పురస్కారం



**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు తెలంగాణ ముస్లిం ఏక్తా అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సంఘం సేవకులు శేఖ్ ముజాహిద్ కు నిర్మల్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారం ఇచ్చి ఘనంగా సన్మానించారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకలలో ఆయన సేవలను గుర్తించి సీనియర్ సివిల్ జడ్జి రాధిక జిల్లా ఖజానా అధికారి సరోజన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్ చేతుల మీదుగా మెమొంటో శాలువాలతో సన్మానించారు. తెలంగాణ ఏక్తా సోషల్ వెల్ఫేర్ సొసైటీ సేవలను గుర్తించి అన్ని రంగాలలో సేవలు అందిస్తున్నట్లు ఎం.సీ లింగన్న కృతజ్ఞతలు తెలిపారు. మీ సొసైటీకి ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఇందులో పెన్షన్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎంసీ లింగన్న, సీనియర్ పాత్రికేయులు ఎంఏ వసిం షకీల్ , మహమ్మద్ ఉస్మాన్, పత్తి శివప్రసాద్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హాష్మి తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు వినియోగించు కున్న అదిలాబాద్ జిల్లా కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** మూడో విడత గ్రామపంచాయ తీ ఎన్నికల్లో భాగంగా బుధవా రం గుడి హత్నూర్ మండలం లోని స్వగ్రామంలోని తోషం తండా గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నఅదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు డా నరేష్ జాదవ్. ప్రజలు కూడా తమ ఓటు హక్కును వృధా చేయకుండా బాధ్యతగా ప్రతి ఒక్కరు ఓటు వేయాలని ఆయన అన్నారు.

# అవ్వకు పోలీసు లాఠే...చేతి కర్ర

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన అవ్వను త్వరితగతిన హాస్పిట ల్ కు తరలింపు**

**సోనాల మండలం కౌట(బి) గ్రా మం వద్ద గాయపడిన అవ్వ**

**గాయాలకు ప్రథమ చికిత్స చే సి, ఎస్పీ ఎస్కార్ట్ వాహనంలో బోథ్ పీహెచ్సీకి తరలింపు**

**ఎస్పీ ప్రత్యేక చొరవతో తక్షణ మే స్పందించిన జిల్లా పోలీసు ను అభినందిస్తున్న ప్రజలు**




**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రం నుండి సొనాలకు వెళ్తున్న క్రమంలో ఒక వృద్ధ మహిళ వాహనం నుండి కింద పడి తలకు గా యాలకు గురి అయింది. ఈ క్రమంలోని అటుగా వెళుతున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవ తీసుకొని తన వాహనంలో ఉన్నటువంటి ఫస్ట్ ఎయిడ్ కిట్ అందజేసి, వెంట నే పీఎస్ఓలు, ఎస్కార్ట్ సిబ్బం ది సహకారంతో అవ్వకు చికి త్స చేశారు. తదుపరి నడవ లేని స్థితిలో ఉన్న అవ్వకు పో లీసు లాఠి ని అందజేసి చే యూతనిచ్చారు. తదుపరి వెం టనే అవ్వను పోలీసు ఎస్కార్ట్ వాహనంలో బోథ్ ప్రైమరీ హె ల్త్ సెంటర్ కు తరలించారు. అ వ్వకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

## ఓటమి భయంతో సర్పంచ్ అ భ్యర్థి ఆత్మహత్యాయత్నం

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రాస్పెల్లిలో ఘటన**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబ ర్ 17, (ప్రజా జ్యోతి) :** చివరి విడత ఎన్నికల్లో సర్పం చ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్ర త్యర్థులు విచ్చలవిడిగా డబ్బు లు పంచు తున్నారని, తనకు బుదవారం జరిగిన ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతో ఆ త్మహత్యాయత్నానికి కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండ లం రాస్ పెల్లి గ్రామానికి చెంది న బొమ్మెళ్ల రాజన్న అటు పో లింగ్ జరుగు తుండగానే ఓట మి భయంతో పురుగుల మం దు సేవించి ఆత్మహత్య య త్నం చేశాడు. బీఆర్ఎస్ పార్టీ మద్దతు దారుడైన రాజన్న ఎ న్నికల్లో ఓటర్లకు పంచేందుకు డబ్బులు లేక ముందుగానే ఓ టమిని పసిగట్టాడు. ఆయన పరిస్థితి విషమించ డంతో గ్రా మస్తులు కాగజ్ నగర్ ఆసు ప త్రికి తరలించారు.



## ఎన్నికల నిబంధనలు ఉల్లం ఘించిన కమలాపూర్ గ్రామం లోని 30 మంది పై కేసు

**నిబంధనలకు విరుద్ధంగా గు మిగూడి ఉండడం చేసిన వారి పై చర్యలు**

**100%వీ, 200వీ% పరిధిలో నియమాలను పాటించాలి**

**జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు**

**గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్**

**గుడి హత్నూర్, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని, నిబం ధ నలకు విరుద్ధంగా గుమి గూ డి ఉండవద్దని గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ తెలియజేశారు. కమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రం పరి సర ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా 144 సెక్షన్ అమలు లో ఉండగా గుమిగుడి ఉన్న 30 మందిపై కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ సూచించ బడిన నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. రెచ్చ గొట్టే వ్యాఖ్యలు చేయవద్దని, ఎన్నికల ప్రక్రియ అనంతరం విజయోత్సవ ర్యాలీలు టపా కాయలు, రంగులు చల్లుకోవ డం లాంటివి చేయకూడదని తెలిపారు.



## దుబ్బగూడ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇళ్లు దగ్ధం

**బాధితులకు నిత్యావసర సరు కులతో పాటు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీ సో యం**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం లోని మెండపల్లి గ్రా మ పంచాయితీ పరిధిలోని దు బ్బగూడ గ్రామంలో ప్రమాద వశాత్తు గ్రామానికి చెందిన మ డావి శ్రీకాంత్ కు చెందిన ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. దింతో ఈ విష యం తెలుసుకున్న మాజీ ఎం పీ రాజ్ గోండ్ సేవ సమితి రా ష్ట్ర అధ్యక్షులు సోయం బాపూ రావు ఉదయం చలిని సైతం లె క్క చెయ్యకుండా బుదవారం ఉదయం 6 గంటలకే బాధితు లకు పరామర్శించి 50కేజీల బి య్యం, నిత్యావసర సరుకులు 5వేల ఆర్థిక సహాయాన్ని అం దించి ఉదారతాను చాటుకు న్నారు. ఇంట్లో ఉన్న సామాగ్రి తో పాటు మూడు తులాల బం గారం కాలిపోయిందని బాధి తులు సోయం బాపూరావు దృ ష్టికి తీసుకురాగా,ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని అధికా రుల దృష్టికి తీసుకెళ్లి నష్ట పరి హారం అందేలా చర్యలు తీసు కుంటామన్నారు.

## ప్రమాదవశాత్తు ఇళ్లు కాలిపోయిన కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**తక్షణ సాయం క్రింద రూ. 10,0 00 లు ఆర్థిక సహాయం**



**ఇంద్రవెల్లి, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్ర వెల్లి మండలంలోని దుబ్బగూ డ గ్రామానికి చెందిన మడావి శ్రీకాంత్ ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది. ఈ విషయం తెలుసుకున్న ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప టేల్ వారి ఇంటికి వెళ్లి పరామ ర్శించి, అధికారులకు కాల్ చేసి బాదితులకు నష్ట పరిహారం అందజేయాలని సూచించారు. తక్షణ సాయం క్రింద ఎమ్మెల్యే తన స్వయంగా రూ. 10,000 ఆర్థిక సహాయం చేశారు. తప్ప కుండ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇ చ్చారు.

